నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 20. 2025 | www.navatelangana.com

విజేతలకు బహుమతుల ప్రధానం



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

మండలంలోని వేపూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు ఆదివారం మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. క్రికెట్ టోర్నమెంట్‌లో మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా 32 క్రికెట్ జట్లు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి విజేత జట్టు మహబూబ్ నగర్ కు చెందిన డీజే రాజు టీమ్ కు రూ. 30 వేల నగదు ట్రోఫీ, రెండవ విజేత గ్రామానికి చెందిన వేపూర్ అంబెద్కర్ యువజన సంఘం కు రూ. 15వేల నగదు, ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో వేపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వంకం యాదవరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వి. మహేందర్, జిల్లా నాయకులు టంకర కృష్ణయ్య జి. భీమయ్య వి.అచ్చన్న ,ఎం.డి షరీఫ్, కె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల ఆకలి తీరుస్తున్న జేకే ట్రస్ట్ చైర్మన్



నవతెలంగాణ-నవాబ్‌పేట

జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) దాదాపు 70 గ్రాముల నుంచి ప్రజల వచ్చారు. ప్రజల కొరకు జేకేట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం నిర్వహిస్తున్నారు.20వ వారం విజయవంతంగా ముగిసిందని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి అన్నారు. దీంతోపాటు ఆదివారం ఉదయం 7 గంటలకు పత్తేపూర్ మైసమ్మ దగ్గర వానర సమూహమునకు (కోతులకు) పండ్లు కూరగాయలు ఆహారంగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ నవాబుపేట వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్‌చారి.నవాబ్‌పేట మండల కాంగ్రెస్ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు, మహబూబ్ అలీ ట్రస్టు ప్రచార కార్యదర్శిలు.రఘు, జోగు చందు, ఆఫీస్ ఇంచార్జ్ నాగలింగం శ్రీకాంత్ చారి లోకేష్ పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ స్వరూపను కలిసిన మాజీమంత్రి



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకురాలు మాజీ జడ్పీటీసీ,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ డీఎస్ రావు సతీమణి డీ స్వరూపను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆప్యాయంగా పలకరించారు. గతకొన్ని రోజుల క్రితం గుండె పోటుతో డీఎస్ రావు మరణించిన సందర్భంగా ఇంటికి వెళ్ళి మనోధైర్యాన్ని అందించారు.తమకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని హామీనిచ్చారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డప్పు బాలకిష్టయ్య మనవరాలు పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, రవిందర్ రెడ్డి ,గోపాల్‌గౌడ్ ,గండు చెన్నయ్య అబ్దుల్లా వెంకటేష్, ప్రకాష్,చెన్నయ్య,రాజన్న, శ్రీనివాస్ శ్రీనివాస్ యాదవ్ ,రఘు, గుప్త ,రఘు గౌడ్, సేవ్యా నాయక్ ,రమేష్ ,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆనాటి మధురక్షణాలు మరువలేనివి



నవతెలంగాణ-నవాబ్ పేట

మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థి దశలో స్నేహితులతో ఉపాధ్యాయులతో సోదరభావంతో చదువుకుంటూ కొన్ని సందర్భాల్లో చేసిన చిలిపి చేష్టలు ,ఆ నాటి ఉపాధ్యాయులు నేర్పిన విద్యా బుద్ధులు గుర్తు చేసుకున్నారు.దాదాపు18సంవత్సరాలు గడిచినా నేటికీ తమ స్నేహితులతో ఆనాటి ఉపాధ్యాయులతో ఒకే సారి కలుసుకోవడంతో మరింత ఆనందంగా ఉందన్నారు.తమ జ్ఞాపకాలను చిరస్థాయిగా గుర్తు ఉండాలని 2005-06 బ్యాచ్ విధ్యార్థుల మొమెంటోలను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు జనార్థన్ సంతోష్ కుమార్ ,జయరాజ్,వెంకట్రాములు, రతన్ సింగ్, వెంకటేష్ గౌడ్, పెంటయ్య ,స్నేహలత ,అరుణ,యాదగిరి,చైర్మన్ లక్ష్మమ్మ ,విద్యార్థులు మహేష్ సురేష్ రాజు, వెంకటయ్య, కాశన్న, రమేష్, శివ కుమార్, యాదయ్య, మల్లేష్ ,యాదయ్య, సైదులు, లక్ష్మణ్ ,యాదగిరి, పాండు, నరసింహ, శ్రీనివాస్ ,గోవింద, సుమతి, అంజమ్మ, శమంత, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన కాజ్వే వంతెన పనులు

- రోడ్డుపైన ఏరులై పారుతున్న మురుగునీరు
- కాంట్రాక్టర్ కారణమంటున్న ప్రయాణికులు
- పగిలిన బీటి రోడ్డు
- గుండెడు గ్రామం పంచాయతీ ఎదుట





నవతెలంగాణ- బాలానగర్

ఎంతో కాలం నుండి డబల్‌రోడ్డు కోసం ఎదురుచూస్తున్న 20 గ్రామాల ప్రజలకు సౌకర్యం కలుగుతుందని 2021. జూన్ నెలలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాలానగర్ జాతీయ రహదారి నుండి ఉడిత్యాల నవాబ్‌పేట వెళ్లే రోడ్డుకు 11 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ చేసే డబుల్ రోడ్డు పనులను జడ్చర్ల ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అమ్మ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ జడ్చర్లకు చెందిన స్వామి టెండర్ లో పాల్గొని రోడ్డును తీసుకొని నాటినుండి నేటి వరకు సగం పనులు చేసి గాలికి వదిలేశారు. దీంతో 20 గ్రామాలకు చెందిన ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముద్దాయి చెరువు అలుగులో కాజ్వే వంతెన నిర్మించడానికి వద్దు నాలుగు సంవత్సరాలు పట్టింది. ఇంకా అసంపూర్తిగానే మిగిలిపోయింది. గుండేడు గ్రామం వద్ద రోడ్డు నీరు వదలడంతో గ్రామపంచాయతీ ఎదుట రోడ్డు కొట్టుకుపోయింది అంతేకాదు ఏ కే లవ్వే గురుకుల పాఠశాల వద్ద పొగ గాలికి వదిలేశారు. సీకులలో నీళ్లు నింపారు. ఇది కాంట్రాక్టర్ పనితీరు ఇలా ఉంది తక్షణమే కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని ప్రయాణికులు అన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మిడ్జిల్

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ మండల నాయకులు విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని వాడ్యాల్ గ్రామానికి చెందిన మహామూదా అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాడ్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్తార్,ఖరీం,ఎం.డి జహీర్,అబ్దుల్ సమద్, ఇర్షాద్, జహీర్,గడ్డల సాయికుమార్,రాధ కృష్ణ,నర్సింహ గౌడ్, గజ్జల మహేష్, కిరణ్, మంగలి రమేష్,ప్రేమ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక కర్షక పోరాటాలు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా 504 రోజులుగా రైతులు చేస్తున్న పోరాటాలు విజయం సాధించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు.ఆదివారం సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘం రైతుసంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో నేడు రైతులు మద్దతు ధర కోసం గిట్టుబాటు ధరకోసం ,దేశ రాజధాని , పంజాబ్, హర్యానా,బీహార్ రైతులు పోరాడుతున్నారని తెలిపారు. రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దళావాలే 54 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నాడని గుర్తుచేశారు. ఆయనకు మద్దతుగా 111 మంది రైతు నాయకులు ఆమర దీక్షకు పునుకున్నారని ఆమె తెలిపింది. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యవసాయ, కార్మిక,రైతుల హక్కులను కాలరాస్తుందన్నారు.ఉపాధి హామీని దెబ్బతీస్తుందన్నారు. మద్దతు ధర ఇవ్వడం లేదని ,మోడీ ప్రభుత్వం ఆర్భాటం తప్ప ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్మిక ,కర్షక, వ్యవసాయ కూలీలు జనవరి 19న ఐక్యత దినోత్సవంతో ఐక్యమవుతున్నారని తెలిపారు.అనంతరం సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ కార్మికులు,కర్షకులు,వ్యవసాయ కూలీలంతా ఐక్యం కావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. బహుముఖ పోరాటాలు నిర్వహించాలన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీస్తూ , బడ్జెట్ సగానికి సగం కోత కోసిందని, రైతులు వ్యవసాయ కూలీలు పారిశ్రామిక కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్న నేడు ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. మద్దతు ధర ఇస్తానని గిట్టుబాటు ధరలు కల్పిస్తానే హామీ ఇచ్చి వాగ్దాన భంగం బీజేపీ చేసిందని తీవ్రంగా ధ్వజమెత్తారు.ఇందులో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వేణుగోపాల్ సత్యన్న ,వి కురుమూర్తి ,వరద గాలన్న ,గోనెల రాములు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియని,చివరి లబ్ధిదారుల వరకు అందిస్తా మని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని అన్నారు . ఇప్పటికే గతంలో జరిగిన ప్రజా పాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుజాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని ఆమె తెలిపారు. ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రీతీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటిం చడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగు తుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని ఆమె స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు.ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగు తుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల మున్సిపాలిటీలలో కలిసిన గ్రామాల్లో 2023 -24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



మహబూబ్‌నగర్ : సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ టౌన్ కార్యదర్శి చంద్రకాంత్ కోరారు. ఆదివారం పట్టణంలో ఇంటింటి మాస్ క్యాంపియన్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మూడో సారి గెలిచాక నూతన ఆర్థిక విధా నాలను, నయా ఉదార వాద ఆర్థిక విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడు తుందన్నారు. ప్రజలను ఇక్కట్ల పాలు చేస్తూ అసమా నతలను పెంచుతుందని అన్నారు. అందులో భాగంగానే పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ రోజు వారి ధరలు విపరీతంగా పెంచు తుందని ఈయన ఆరోపించారు. అందులో భాగంగానే మహబూబ్‌నగర్ టౌన్‌లో గడప గడప మాస్‌ఫండ్ సేకరించిందన్నారు.ఇందులో భాగంగానే ఐదు వేల రూపాయలను సేకరించామని తెలిపారు. కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజ్ కుమార్, నాయకులు వరదగాలన్న ,లక్ష్మీ, కళావతి, గంగప్ప ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ భవనం ఇతర సంస్థలకు ఇస్తే ఉద్యమిస్తాం

- దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం నడిబొడ్డులో ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల పక్కల ఉన్న ఎస్సీ కాలేజీ హాస్టల్ భవనాలు స్థలాన్ని, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్కు,(స్టేడియం కు) ఇస్తే ఉద్యమిస్తామని దళిత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు తెలిపారు.ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అధ్యక్షతన రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య,ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్, రాష్ట్ర అధ్యక్షులు సింగిరెడ్డి పరమేశ్వర్, టిఎంఆర్ పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోయపల్లి నర్సింహులు, దళిత క్రిస్టియన్ దండోరా రాష్ట్ర నాయకులు మామిడి సామెల్, జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కంచి మీ లక్ష్మణ్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహ, టిఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు, ప్రజా సంఘాల ఐక్యవేదిక, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, బహుజన మహనీయుల శోభయాత్ర జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్ మాట్లాడుతూ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ వాళ్లు ఆ స్థలం కావాలని అడిగారంటే మహిళలను,చదువుకు దూరం చేయాలని, దళిత మహిళల విజ్ఞానాన్ని ఆదిలోనే అణచివేయాలని కుట్రతో చేశారని వారు ఆరోపించారు.1972 లో ఆ స్థలంలో ఎస్సీ హాస్టల్ ఉన్నది.ఆ తర్వాత మహేంద్రనాథ్ మంత్రిగా ఉన్నప్పుడు, మొదటి ఎస్సీ మహిళ గురుకులం జిల్లాలో ప్రారంభించారని గుర్తుచేశారు. 2012లో ధర్మాపూర్ దగ్గర, ఎస్సీ మహిళా గురుకులం ఏర్పాటు అయిన తర్వాత, ఇక్కడ ఎస్సీ కాలేజ్ హాస్టల్ కొనసాగిందన్నారు. ఈ హాస్టల్లో 600 మంది విద్యార్థులు చదువుకునేవాళ్ళు,ఎక్కువమంది విద్యార్థులు చదువు కోవడానికి కారణం, బస్టాండు, రైల్వే స్టేషన్, కాలేజీలు, స్కూల్స్, దగ్గరగా ఉండడం. ప్రత్యేకంగా మహిళలకు రక్షణగా ఉండడం. దూర పతం నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

హాస్టల్లో చిన్న చిన్న సమస్యలు, సాకు చూపి డ్రైనేజీ, బాతు రూమ్ లు,మైనర్ రిపైర్స్, చేస్తామని, విద్యార్థులు మోసం చేసిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం, 10 గుంటల భూమి అప్పుడున్న మంత్రి అండతో, లాగేసుకుని స్పోర్ట్స్ వాళ్లకు అప్పగించారని తెలిపారు.ఆ తర్వాత హాస్టల్‌ను షాషాప్ గుట్టకు మార్చారన్నారు.350 మంది చదువుకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఎస్సీ కాలేజ్ మహిళాహాస్టల్, డిస్మెంటల్ చేసి, కొత్తగా ఐదు ఫ్లోర్లతో నూతన భవనం నిర్మించాలని 2022 జూలైలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కమిషనర్ కు ప్రతిపాదన పంపడం జరిగిందన్నారు. ఆ ప్రతిపాదన టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చెయ్యకుండా చేసిందన్నారు.2022 ప్రతిపాదనల ప్రకారం, అదే స్థలములో, ప్రజా ప్రభుత్వం ఎస్సీ మహిళా కొత్త హాస్టల్ భవనాన్ని నిర్మించాలన్నారు. స్పోర్ట్స్ అథారిటీ వాళ్లు, తీసుకున్న 10 గుంటల భూమి తిరిగి హాస్టల్ కి ఇవ్వాలని, దళిత మహిళలను చదువుకు దూరం చేసే డీఐఎస్ఓ ప్రతిపాదన విరమించుకోవాలన్నారు. జిల్లా అధికారులు రాజకీయ నాయకులు, దళిత మహిళలు చదువుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. కానీ దూరం చేసే ప్రతిపాదనలను అంగీకరించవద్దని, రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.సమావేశంలో.మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాల్,పీయూ జెఏసీ నాయకులు బత్తిని రాము,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా చైర్మన్,కమలాకర్,కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మల్లేష్, కేవీపీఎస్ నాయకులు మనోహర్, రవి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

తడి ఆరిన జీవనది

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు జీవన ఆధారమైన కృష్ణ ,తుంగభద్ర భీమా నదులు తడి ఆరిపోతున్నాయి. ఎగువ ప్రాంతం నుంచి చుక్క నీరు కూడా కిందికి రావడం లేదు. ఇప్పటికే శ్రీశైలం రిజర్వాయర్ డెడ్ స్టోరేజీకి పడిపోయింది. జూరాల, కోయిల్ సాగర్ నీటి మట్టాలు సైతం రోజురోజుకు గణనీయంగా తగ్గిపోతున్నాయి. అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విచ్చలవిడిగా విద్యుత్ వినియోగం చేయడం వల్లే నీటి సమస్య తలెత్తుతున్నదని పలువురు విమర్శిస్తున్నారు.

- డెడ్ స్టోరేజీ కి పడిపోయిన రిజర్వాయరు
- ఆగిన ఎగువ నుంచి వరద
- విద్యుత్తు కోసం అధిక వినియోగం
- నీటిని నిల్వ చేసుకోలేని తెలంగాణ
- రభి ఆయకట్టుకు చివరి వరకూ నీరందడం కష్టమే



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు తాగునీరు అందించే జీవనదులలో కృష్ణా ,తుంగభద్ర భీమా నదులు ముఖ్యమని చెప్పవచ్చు. అయితే కృష్ణానది నీటి జలాలు తడి ఆరిపోతున్నాయి.జీవనగని చెప్పుకునే కృష్ణాకు ఎగువ నుంచి జలధర ఆగి పోవడంతో శ్రీశైలం జూరాల రిజర్వాయర్లు ఖాళీకుండల్లా కనిపిస్తున్నాయి. జూరాల పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9. 8 టీఎంసీలు కాగా ఖాజా లెక్కల ప్రకా రం 7.6 టీఎంసీల నీటి నిల్వ ఉంది. శ్రీశైలంలో 25.81 టీఎంసీల కు గాను105.5 టీఎంసీల నీటి నిల్వ ఉంది. గత ఎడాది నీటి నిలువ లేకపో వడం తో రిజర్వాయర్ నుంచి సాగునీటి కొసం పంపింగ్ చేసే మోటార్లు



డిసెంబర్ నాటికే నిలిపేశారు. ఈసారి పుష్కలంగ నీళ్లు ఉన్నప్పటికీ విచ్చలవిడిగా నీటిని వాడటం వల్ల రిజర్వాయర్లు వేగంగా ఖాళీ అవుతున్నాయి.జూరాలకు ఇన్‌ఫ్లో ఆగిపోయింది.నవంబర్‌లోనే గేట్లు మూసేశారు.ఇక పవర్ హౌస్ ఉన్ననెట్టెంపాడు బీమా, కోయిల్‌సాగర్‌లకు నీళ్లు వదలడం లేదు.యరాలాల్ బీమా లెఫ్ట్ కెనాల్‌కు సైతం నీటిని నిలిపేశారు.జూరాలకు ఇన్‌ఫ్లో లేకపోగా కిందికి ఒక వెయ్యి 481 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా నిర్మించిన కల్వకుర్తి తిపోతల పథకానికి సాగునీటి కోసం పంపింగ్ కొనసాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు కోసం ఇప్పటివరకు 308 పాయింట్ 984 టీఎంసీల నీటిని వాడగా 199. 38 టీఎంసీల నీటిని ఏపీ ప్రభుత్వం ఉపయోగించుకున్నది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని నీటిని వాడక పోవడం వల్ల రభి సాగుకు చివరి దశలో నీటి సమస్య ఏర్పడే అవకాశా లున్నాయని ప్రజాసంఘాలు నాయకులు తెలిపారు.

రిజర్వాయర్లు వెలవెల

కృష్ణ ,తుంగభద్ర, బీమా నదుల పరిధిలో నిర్మించిన రిజర్వాయర్లు వేలవేల బోతున్నాయి.ఖరీఫ్ మొదలుకొని రబీకి సైతం సాగునీటిని వదలడం వల్ల ఈ సమస్య ఏర్పడింది.కృష్ణాలో నీటి సమస్య ఏర్పడితే పాలమూరు నల్లగొండ జిల్లాలకు తాగుసాగు నీటితో పటు హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు తాగునీటి సమస్య ఏర్పాడే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.సాగు నుంచి సమస్య వల్ల చివరిగాయకట్టుకు మీరు సమస్యగా ఉంటుంది. ముందు చూపుతో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కొరుతున్నారు.

ఆరుతడి పంటలకు గడ్డుకాలం

జిల్లాలో ప్రాజెక్టుల పరిధిలో ఉండే తాయకట్టు ప్రాంతంలో మక్కా,వేరుశనగ, పెసర ,మినుములు వంటి పంటలను సాగు చేశారు. కల్వకుర్తి, అచ్చంపేట, నారాయణపేట, వనపర్తి గద్వాల ప్రాంతాలలో కూరగాయల సాగును అధికంగా చేస్తారు. ఈ పంటలన్నీ ఆరుతడిగానే సాగు చేస్తారు. రిజర్వాయర్లు ఖాళీ కావడం తో ఈసారి చివరి వరకు సాగునీరు అందడం కష్టమేనని రైతులు తెలిపారు.

లీకేజీలు వరి కడితే

శ్రీశైలం జూరాల పరిధిలో ఉండే ప్రాజెక్టుల నుండి నీరు లీకేజీలు అరికడితే నీటి సమస్య తగ్గే అవకాశం ఉంది. జూరాల 32,35 సెట్టర్ల నుండి ప్రతి ఏటా నీరు లీకేజీ అవుతుంది.గతంలో అనేకసార్లు రైతు సంఘాల నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు. ఇక శ్రీశైలం పరిస్థితి దయనీయం. అవసరమున్న లేకున్నా విద్యుత్తు కోసం నీటిని వాడటం వల్ల తెలంగాణ రాష్ట్రం , ఆంధ్రప్రదేశ్ సైతం కష్టాల్లో పడుతుంది. అందుకే ఇరు రాష్ట్రాలు కలిసి ముందు చూపుతో సాగునీటి సమస్య రాకుండా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

నీటి సమస్య రాకుండా చూడాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు ప్రాణాధారమైన కష్ణ తుంగభద్ర బీమా నదుల ద్వారా ద్వారా వచ్చే నీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలి. లీకేజీలను అరికట్టడానికి షట్టర్లను రిపేర్ చేయాలి. ప్రధానంగా చివరి ఆయకట్టుకు సాగు నీరండలంటే వృధాగా పోతున్న నీటిని నియంత్రణ చేయాల్సిన అవసరముంది.
బాల్‌రెడ్డి ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్ కర్నూల్

నవతెలంగాణ
వనపర్తి
సోమవారం | జనవరి 20, 2025 | www.navatelangana.com

మత సామరస్యానికి ప్రభుత్వం కృషి

- ఖానాపూర్ చర్చి అభివృద్ధికి రూపాయలు ఐదు లక్షలు మంజూరు
- టీపీసీసీ అధికార ప్రతినిధి గీతా కార్మిక డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్



నవతెలంగాణ -ఆత్మకూర్

కుల మతాల చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు కొనసాగుతున్నాయని.... కాంగ్రెస్ పార్టీ దేశంలో... తెలంగాణ రాష్ట్రంలో కుల మతాలకు కలుపుకొని అతీతంగా పాలన కొనసాగుతుందని మతసామరస్యాన్ని పెంపొందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి, గీతా కార్మిక డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ ఎంబి ఏరుషాలేం చర్చి 40వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఖానాపూర్ చర్చి అభివృద్ధి కోసం మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఐదు లక్షల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు.అలాగే చర్చి ప్రాంగణంలో తన సొంత నిధులతో బండలను వేయిస్తానని నాగరాజు గౌడ్ ప్రకటించారు. సుమన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి ప్రపంచశాంతి కోసం ప్రార్థనలను నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ప్రేమయ్య వేణుగోపాల్, చెన్నయ్య, బాబు, ఏలియా, రవీందర్, భగవంతు, గడ్డం శ్రీకాంత్ దేవరాజు, వంశీ, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ వీపనగండ్ల



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతులకు రైతు భరోసా 15000 ఇస్తామని చెప్పి మాట తప్పిందని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎండి సర్దార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా 15వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా 15000 ఇవ్వకుండా 12000 మాత్రమే రెండు విడతల్లో చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అన్యాయం ఇచ్చిన మాట ప్రకారం 15వేలు చెల్లించి మాట నిలబెట్టుకోవాలన్నారు. రైతు భరోసా చెల్లించకపోవడంతో రైతుల పులి చేసి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు విడుదల కలిపి రైతు భరోసా ఒకేసారి 15000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా చేసిన రైతు రుణమాఫీ పూర్తి చేసి రెండు లక్షలు రుణమాఫీ చెల్లించాలని డిమాండ్ చేశారు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- పెబ్బేరు

శ్రీరంగాపురం మండలం కంబాలాపురం తాండ గ్రామంలో చంద్రమ్మ అనారోగ్యంతో చనిపోయారు.ఈ విషయాన్నీ తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ శ్రీరంగాపురం మండలం నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ద్రుష్టి కి తీసుకుపోగా వారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ కన్వీనర్ మల్లేష్ యాదవ్, 5000/- మృతురాలి కుటుంబానికి అందజేశారు.కార్యక్రమంలో ఆంగోతు బలరాం నాయక్ ,మోహన్ నాయక్, వెంకటేష్ నాయక్ ,రవినాయక్, గోపాల్ నాయక్ ,గురునాయక్ ,కృష్ణయ్య మేకల నగేష్ ,మేకల భరత్, మేకల రాజ్ కుమార్ శంకర్ నాయక్,తిరుపతి నాయక్,రాజు నాయక్,గోపాల్ నాయక్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సుడిగాలి పర్యటన
- క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ పెబ్బేరు

క్రీడల్లో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించిన చెలిమిళ్ళ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల విజేతలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు.

క్రికెట్ పోటీలను ప్రారంభం

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కార్యాలయం ప్రక్కనగల క్రీడా మైదానంలో శ్రీ చౌడేశ్వరి మాత ఉత్సవాల సందర్భంగా నిర్వహించే పెబ్బేర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి ప్రారంభించారు.పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు శివ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా కేకును కోసి బాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన డాక్టర్ వేణుగోపాల్ ఇటీవల గుండెకు శాస్త్ర చికిత్స చేయించుకున్నారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు.. పెబ్బేరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ స్థలంలో నూతనంగా నిర్మించిన వాలీబాల్ క్రీడ మైదానాన్ని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ రామన్ గౌడు, కౌన్సిలర్లు ఎల్ల స్వామి, అక్కమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి సురేందర్ గౌడ్, రాంరెడ్డి, శివకుమార్, గోవింద నాయుడు, రాములు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి 24 వరకు గ్రామసభలు

నవతెలంగాణ పాన్‌గల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన 26 నుంచి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు అంశాల అమలు చేయడం పురస్కరించుకొని పానగల్ మండలంలో గ్రామాలలో 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో గోవిందరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 21న అన్నారం తండా అన్నారం బహదూర్ గూడెం బండి పల్లి, 22న రేమద్దుల, చింతకుంట కిష్టాపూర్ తాండ కొత్తపేట, 23న దావూద్ ఖాన్ పల్లి గోపులాపురం జమ్మాపురం నిజాంబాద్ పానుగల్ షాగాపూర్ 24న చేతపల్లి తెల్ల రాళ్లపల్లి తాండ గ్రామ సభ్యలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

నిజమైన రైతులకు రైతు భరోసా లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ వనపర్తి రూరల్

వ్యవసాయ యోగ్యమైన భూమి కలిగిన రైతులకు రైతు భరోసా లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ యోగం కానీ భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హుల ఎంపిక కోసం జరుగుతున్న సర్వే మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని దండుగడ్డ ప్రాంతంలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను, ఇప్పటికే లేఅవుట్లుగా మారిన భూములను తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అర్హులైన, నిజమైన రైతులకు రైతు భరోసా లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా వ్యవసాయ యోగ్యం కానీ భూములను లేఅవుట్లు, ఇల్లు నిర్మించుకున్న భూములు, భూ సేకరణ చేసిన భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.నిజమైన అర్హులు ఎవరు అనేది పక్కాగా గుర్తించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జెడ్పి డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్, వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల ,ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని చివరి లబ్దిదారుల వరకు అందిస్తామని ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని. ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామసభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్



నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లకు ఆదేశించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా కొత్త రేషన్ కార్డులకు, కొత్త సభ్యుల చేర్పులపై దరఖాస్తులు స్వీకరించాలని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే గతంలో జరిగిన ప్రజా పాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని వారు తెలిపారు. ఈనెల 26న ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజాభిప్రాయాలు తీసుకోవడంతోపాటు గ్రామసభలు, ప్రజా పాలన సేవ కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎం డి ఓ కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రీతిలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకరించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబితా ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామసభలలో ప్రదర్శించాలని, అదేవిధంగా కొత్తగా గ్రామసభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని వారు సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వారు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మునిసిపాలిటీలలో కలపడం జరిగిందని ఈ గ్రామాలలో 2023-24 లో జరిగే ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణలో తీసుకోవడం జరుగుతుందని వారి స్పష్టం చేశారు. 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని సిఎస్ ఆదేశించారు. గతంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామసభలకు కూడా చేపట్టాలని ఆమె అన్నారు. ప్రతిరోజు ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే గ్రామసభ నిర్వహించాలన్నారు.ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆమె తెలిపారు

కార్మిక కర్షక ఐక్య పోరాటాల్లో కొత్త దిశ ప్రారంభం

- జిల్లా సదస్సులో కార్మిక సంఘాల నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

దేశంలో కార్మిక కర్షక ఐక్య పోరాటాల్లో కొత్తదశ ప్రారంభమైందని, అందుకు నాందిగా భావిస్తూ జనవరి 19వ తేదీని కార్మిక కర్షక ఐక్య పోరాట దినంగా ప్రకటించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.వనపర్తి గాంధీ నగర్ లోని మహిళా కమ్యూనిటీ హాల్లో కార్మిక, కర్షక ఐక్యత దినం సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం. రాజు అధ్యక్షతన ఆదివారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ జిల్లా సదస్సుకు ప్రధాన వక్తలుగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ,తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు ఇతర శ్రామిక వర్గాల జీవనాధారంపై పాలకులు నిరంతరం దాడి చేస్తున్న నేపథ్యంలో జనవరి 19న బలోపేతమైన సమైక్య పోరాటాల ప్రారంభ సూచికగా కార్మిక, కర్షకుల ఐక్యత దినంగా జరపాలని అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు సంయుక్తంగా నిర్ణయించాయని తెలిపారు. దీన్ని కార్మిక కర్షక ఐక్య పోరాటాల్లో కొత్త దిశ ప్రారంభమైందని భావించవచ్చని అన్నారు. 1982 జనవరి 19న సాధారణ సమ్మె సాధించిన గొప్ప విజయం కార్మికులు, కర్షకులు ఐక్యత అని చెప్పొచ్చన్నారు. 43 సంవత్సరాల క్రితం స్వతంత్ర భారతదేశ చరిత్రలో చైతన్యవంతమైన ఐక్య పోరాట రూపంలో సాధారణ సమ్మె చేపట్టారని తెలిపారు. ఆ సమయంలో పట్టణ, గ్రామీణ కార్మికులు కలిసి ఒకే వేదికపై జరిపిన ఒకరోజు సాధారణ సమ్మెను కార్మిక, కర్షకులు సాధించిన గొప్ప విజయం గా భావించవచ్చన్నారు.ఆ సాధారణ సమ్మెలో తమిళనాడు ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులపై కాల్పులు జరిపి పదిమందిని పొట్టన పెట్టుకున్నదన్నారు. అమరులైన వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరము జనవరి 19న కార్మిక ,కర్షక ఐక్యత దినం పాలకవర్గాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, కూలీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తున్నారని తెలిపారు. జాతీయ క్యాంపియన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక యూనియన్లు, జాతీయ ఐక్య సంఘటనలు ఫెడరేషన్ జరిపిన సమ్మె సందర్భంగా రూపొందించిన డిమాండ్లలో వ్యవసాయ కార్మికులకు సంబంధించి కనీస వేతనాల చెల్లింపు, వారి సంక్షేమం కోసం ఒక సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరల చెల్లింపులు కూడా



ఉన్నాయన్నారు. కార్మికులు, ట్రేడ్ యూనియన్లు కనీస వేతనాల చెల్లింపు, కార్మిక చట్టాల అమలు తదితర అంశాలపై పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. కార్మిక వర్గం, రైతులకు కనీసం మద్దతు ధరలు కావాలని, వ్యవసాయ కార్మికులకు గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మ శాస్త్రం తేవాలని ప్రయత్నిస్తుందని అన్నారు. కావున సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా భారతదేశ ఐక్యత కోసం లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోవడం లేదని, మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం తప్ప మిగతా ఏవి అమలు కాలేదన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వలేదని, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయ లేదన్నారు. రోజుకు కనీస వేతనం 600 ఇవ్వలేదని విమర్శించారు. కావున రాబోయే కాలంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో రైతులు ,వ్యవసాయ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆర్పీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. కృష్ణయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. ఎస్. రమేష్, గంధం మదన్, డి. కురుమయ్య, సిఐటియు నాయకులు మద్దిలేటి, బీసన్న, నారాయణమ్మ ,మహేశ్వరి, బషీరా బేగం ,లాల్ ,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంధం గట్టయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్, భాస్కర్ కాజా తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి గ్రామసభలు

నవతెలంగాణ- వీపనగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం పురస్కరించుకొని వీపనగండ్ల మండలంలో గ్రామాలలో 21 నుంచి 23 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 21న బొల్లారం,వీపనగండ్ల, నాగర్ల బండ తండా, రంగవరం మధ్యాహ్నం తూముకుంట సంపత్ రావు పల్లి గోపాల్దిన్నె 22న వల్లభాపురం తూముకుంట గోవర్ధనగిరి మధ్యాహ్నం వల్లభాపురం తండా కల్వరాళ్ల 23న పుల్గర్ చర్ల మధ్యాహ్నం సంగి నేని పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఆయా గ్రామాల ప్రజలు గ్రామసభలో పాల్గొని సంక్షేమ పథకాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు

చౌడేశ్వరిదేవి ఉత్సవాలకు చిన్నారెడ్డికి ఆహ్వానం

- పెబ్బేరు రైతు సంఘం నాయకులు



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రంలో అత్యంత ప్రత్యేకత కలిగిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే అంతర్రాష్ట్ర అఖిలభారత ఒంగోలు జాతి పశుబల ప్రదర్శన బండలాగుడు పోటీలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డిని ఆహ్వానించినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ తమ వంతు సహకారం అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. బండలాగుడ పోటీలకు పాల పండ్ల కేటగిరి విభాగానికి లక్ష పదివేల రూపాయలు బహుమతిని ప్రకటించామన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు మదనాపురంకు ఎమ్మెల్యే రాక

- విజయవంతం చేయాలని వడ్డే కృష్ణ పిలుపు..

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలానికి సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని దుప్పల్లి గ్రామంలో కందూర్లను ఉద్దేశించి మహబూబ్ సుభాని దర్గా దగ్గర పూజలు చేస్తారని తెలిపారు. తర్వాత ద్వారక నగరం గ్రామపంచాయతీ భవన ప్రారంభం, మండల కేంద్రంలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ, రామన్ పాడు గ్రామంలో డ్రోన్ పరికరంతో వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమం, శంకరమ్మ పేట నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభం ఉన్నట్లు సూచించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, లబ్ధిదారులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

సంక్షేమ పథకాల సర్వేను త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ- పెబ్బేరు

సంక్షేమ పథకాల సర్వే త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆదివారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాలలో అర్హులైన లబ్దిదారుల గుర్తించే సర్వేను ఆయన తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ,కొత్త రేషన్ కార్డుల జారి, పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే సర్వేను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు అర్హులైన రైతు కుటుంబాలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చేందుకు జీపిఎస్ జియో టాకింగ్ యాప్ ల ద్వారా వ్యవసాయ యోగ్య లేని భూములు లే అవుట్ ప్లాట్లు, ఇరిగేషన్, రోడ్డు సేకరణ కొరకు సేకరించిన భూములు, ఇప్పటికే ఇల్లు నిర్మించుకున్న స్థలాలు, పారిశ్రామిక స్థలాలను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఏమాత్రం భూములు లేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000 ఆర్థిక సహాయం అందించే నిజమైన లబ్దిదారులను నిబంధనల ప్రకారం ఈ సర్వేలో గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా ఇప్పటికే రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సూపర్ చెక్ చేసి ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించి జాబితా నుండి తొలగించాలని



ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల జారీకై జాబితాను సద్ధం చేయాలని ఆయన సూచించారు . సర్వే మొత్తం జనవరి 20 లోపు పూర్తి చేయాలని ఈనెల 21 నుండి నిర్వహించె గ్రామసభలపై గ్రామాల్లో, వార్డుల్లో టామ్ టామ్ చేయించి ముందస్తు ప్రచారం చేయించాలని ఆయన సూచించారు. ఆయన వెంట తాసిల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు ఆయన వెంట ఉన్నారు.

ప్రజా పోరాటాల రథసారధి సీపీఐ(ఎం)

- రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల



నవతెలంగాణ - మదనాపురం

ప్రజా పోరాటాల రథ సారధి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల పోస్టర్లను ఆదివారం విడుదల చేసి మాట్లాడారు. నాలుగో మహాసభలు ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయన్నారు.మహాసభల సూచికంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్ రిలీజ్ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,బివి రాఘవులు తెలం గాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నట్లు వెల్లడిం చారు. అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్ర మంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చిరంజీవి, చెన్నయ్య, మణి వర్ధన్, వెంకటేష్, మొగిలి, హమాలీలునాగరాజు, తిరుపతయ్య, బుచ్చన్నసవరయ్య పాల్గొన్నారు.

పాన్‌గల్: సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పానగల్ మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఎం బాలయ్య నాయక్



అన్నారు. తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) నాల్గవ మహాసభలు సంగారెడ్డి జిల్లాలో 25 నుంచి 8 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహా సభలకు సంబంధించిన గోడపత్రికలను తెల్ల రాళ్లపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి కృష్ణయ్య నాయకులు శేఖర్ యాదవ్, చిన్నయ్య, సీఐటీయూ నాయకులు నాగయ్య, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకల్లో మాజీ సర్పంచ్ గోవింద శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని పెద్ద మార్ గ్రామానికి చెందిన మహమ్మద్ జాంగిర్ కుమారుడు మహమ్మద్ ఇలియాజ్ భాష వివాహ వేడుకలకు వారి ఆహ్వాన వచ్చింది.ఈమేరకు కొత్తకోట లో ఆదివారం జరిగిన వివాహ ఒలిమా వేడుకల్లో పెద్ద మారు గ్రామం మాజీ సర్పంచ్ గోవింద శ్రీధర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు సాయి ప్రణీత్ గౌడ్ బిజెపి నాయకులు కటిక శ్రీనివాసులు యువ నరసింహ ఎండి సయ్యద్ జాఫర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | జనవరి 20, 2025 | www.navatelangana.com



గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమిపూజ

నవతెలంగాణ-తాడూర్

మండల పరిధిలోని నాగదేవుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీకి ఆదివారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు గాను ప్రతి గ్రామంలో సచివాలయ భవనం అవసరమని భావించి సచివాలయం భవనం లేని ప్రతి గ్రామాన్ని గుర్తించి నూతన భవనాలను త్వరితగతిన నిర్మాణం అయ్యేలా చూడాలని ఆయన ఆదేశాల అనుసారం మన నాగదేవుపల్లి గ్రామంలో నూతన గ్రామ సచివాలయం భవనం నిర్మాణానికి భూమిపూజ చేసుకోవడం చాలా సంతోషమన్నారు. ఇంకా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామాలను గుర్తించి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తాడూర్ మండల పాక్స్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, సంబధిత అధికారులు, నాగదేవ్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-కల్వకుర్తి

మండలంలోని మార్చాల గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒక రోజు ఒకేచోట గడిపారు. అనంతరం అప్పట్లో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎక్కడెక్కడో స్థిరపడి ఒకే చోట చిన్ననాటి స్నేహితులందరం కలిసి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులకు స్పింక్లర్ల పంపిణీ

నవతెలంగాణ-తాడూర్

మండలానికి చెందిన రైతులకు ప్రభుత్వ సబ్సిడీ కింద మంజూరు అయిన స్ప్రింక్లర్ సెట్‌లను సోమవారం మండల కేంద్రం ఎంపీడీఓ కార్యాలయ సముదాయంలో ఉదయం 9.30గంటలకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేస్తారని ఎంపీడీవో ఆంజనేయులు శనివారం ప్రకటనలో తెలిపారు.

వడ్డెర సంఘం నియోజవర్గ అధ్యక్షుడిగా వరికుప్పల ఆంజనేయులు



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల ఆంజనేయులు కల్వకుర్తి నియోజకవర్గం నూతన వడ్డెర సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శివరాత్రి అయిల మల్లు, ఉపాధ్యాక్షురాలు మల్లేశ్వరి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఆంజనేయులుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీలు మారుతున్న, పాలకులు మారుతున్న వడ్డెర కులస్తుల బతుకులో ఎలాంటి మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో సుమారు 20వేల పైచిలుకు ఉన్న వడ్డెర్లను చైతన్యపరిచి వడ్డెర ఎస్టీ సాధన ఉద్యమానికి సిద్ధమయ్యే విధంగా పనిచేస్తారని, అందుకు కులస్తులు సహకరించాలని కోరారు. నియోజకవర్గ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు, జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కులస్తుల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు దేరంగుల శ్రీను, కల్వకుర్తి మండల అధ్యక్షుడు జరిపేటి గణేష్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షురాలు సంపంగి శారద, కార్యదర్శి దేరంగుల వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో దళిత అధికారులకు రక్షణ లేదు

- పీవీ.రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గోవురాజు
- ప్రజా పాలనలో దళిత మహిళ తహసీల్దార్‌కు అవమానం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మహాభారతంలో నిండు కౌరవసభలో ద్రౌపతికి జరిగిన అవమానమే నేడు దళిత మహిళ మండల తహసీల్దార్‌కు ప్రజపాలనలో అవమానం జరిగిందని పీవీ.రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గోవురాజు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఒక మండలానికి మేజిస్ట్రేట్ అయినా, దళిత మహిళా తహసీల్దార్ పైన అలివి కానీ పనులను మేము చెప్పింది చేయాలనీ బెదిరింపులకు దిగడం సిగ్గు చేటన్నారు. ఒక మండల మేజిస్ట్రేట్, తహసీల్దార్ అంటే అధికార పార్టీ నాయకులకు మడుగులు ఒత్తే అధికారులు కాదని, మా దళిత తహసీల్దార్ రెవిన్యూ చట్టాలను నిక్కచ్చిగా వ్యవరిస్తున్నా అధికారులను బెదిరిరిస్తే దళిత జాతి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దళిత తహసీల్దార్‌ను అవమానించిన అధికార పార్టీ నాయకులు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇలాగే దళిత అధికారులను బెదిరింపులకు, ఇబ్బందులకు గురిచేస్తే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీవీ.రావు మాల మహానాడు నాయకులు బీజ్జ వెంకటేష్, ఏటూరి వెంకటయ్య, నిరడీ ప్రకాష్, గట్టు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తున రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ వట్టెం వెంకటయ్య(57) శనివారం రాత్రి కందుకూరు దగ్గర రోడ్ క్రాసింగ్ అయ్యే సందర్భంలో స్కూటీ అదుపుతప్పి కిందపడి అక్కడికక్కడే మరణించారు. ఇతను ఆర్మీలో ఏఎంసీలో పనిచేస్తూ 2010లో కేరళలో పదవి విరమణ పొందారు. అప్పటి నుంచి ఇక్కడి ప్రభుత్వం కల్పించిన ఉద్యోగంలో పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. మంచితనానికి మారుపేరుగా అందరిని కలుపుకొని పోయే వ్యక్తిగా ఉండేవాడని తన సన్నిహితులు తెలిపారు. రేపు తన స్వగ్రామంలో అంత్యక్రియలు ఉంటాయని తన కొడుకు తెలిపారు.

పారదర్శకంగా సర్వేలు నిర్వహించాలి : ఆర్డీవో కె.సురేష్

నవతెలంగాణ-తెలకపల్లి



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు, సర్వే సిబ్బంది గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాకి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులకు సంబంధించిన సర్వే విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ ఆర్డీవో కే.సురేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దూరు గట్టునులకుదురు గ్రామాలలో వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను త్వరితగతిన ఎంపిక చేయాలని సూచించారు. ఆయా క్లస్టర్స్ ప్రత్యేక అధికారులు మండల పరిధిలోని పెద్దూరు, బొప్పల్లి, గడ్డంపల్లి, గట్టు నెల్లికుదురు తదితర గ్రామాలలో తమ టీంతో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామ్‌లాల్, తహసీల్దార్ జాకిర్ అలీ, ఆర్ఐ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


నాలుగేండ్లైనా ధరణిలో..
అక్షర దోషం మార్చలే

- తహశీల్దార్, ఆర్డీవో, జేసీ వరకు వెళ్లినా పనికాలే
- నా సమస్యను పరిష్కరించండి
- నాగర్‌కర్నూల్ జిల్లా మొదటి ధరణి రిజిస్ట్రేషన్ బాధితుడి ఆవేదన

నవతెలంగాణ-ఉప్పునుంతల

ధరణి పోర్టల్ ఏర్పడ్డ మరుసటి రోజే నాగర్క ర్నూల్ జిల్లా మొదటి రిజిస్ట్రేషన్ అయిన రైతుకు సంతోషం లేకుండా పోయింది. ధరణి పోర్టల్ సాంకేతిక లోపం వల్ల అక్షర దోషం ఏర్పడి నాలుగేళ్లయిన నేటి వరకు సమస్యను పరిష్కరించడంలో అధికారు లు పూర్తిగా విఫలమయ్యారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఉప్పునుంతల మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన రైతు కుందేళ్ల వెంకటర మణ తన తల్లి పేరుమీద ఉన్న పొలాన్ని గిఫ్ట్ డీడీ కింద అక్టోబర్ 2021న రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అప్పుడప్పుడే డెవలప్ అయిన ధరణి సాఫ్ట్‌వేర్ కార ణంగా వెంకటరమణకు బదులు 'వెంకత రమన అని అతని తండ్రి పేరు జంగైఅహ్' అని పాసుబుక్కులో తప్పుగా ముద్రణ పడింది. అయితే అతను జరిగిన పొరపాటును అధికారులకు వివరించాడు ప్రస్తుతం ధరణిలో కరెక్షన్ లేదని, కరెక్షన్ వచ్చాక తప్పకుండా తప్పులను సరిదిద్దుతామన్నారు. మార్చి 15 2024 రోజున ధరణి పోర్టల్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దాంతో ఆధార్ కార్డ్‌లో ఉన్నట్టు పేరు మార్చాలని చాలానా కట్టి అప్లికేషన్ ఫర్ పాస్ బుక్ డేటా కరెక్షన్ అప్లికేషన్ నెంబర్ 240002 0086 దరఖాస్తు చేస్తే నెల తర్వాత ఆర్డిఓ ఆఫీస్‌లో పెండింగ్ ఉన్నట్టు చూపిందన్నారు. అది కాస్త సరి చేయగానే అడిషనల్ కలెక్టర్ పెండింగ్ అని కనిపిం చ సాగింది. దానికి కూడా 23వ తేదీ డిసెంబర్ 2024 జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ద్వారా అన్ని డాక్యుమెంట్లను జోడించి అప్లికేషన్‌ను ఆమోదించి ధరణి పోర్టల్‌లో జరిగిన పొరపాటున సరిదిద్దాలని వేడుకుంటే ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని బాధితుడు వాపోయాడు. ఇప్పుడు ధరణి తీసేసి భూభారతి ఏర్పాటు కానున్న తరుణంలో సమస్యను పరిష్కరిస్తే కొత్తగా వచ్చే పాస్‌బుక్‌లోనై నా సరైన పేర్లు నమోదయి వస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.




ప్రజావాణి
తేది : 23 / 12 /2024.
క్రమ సంఖ్య : Dharani – 2400020086
దరఖాస్తుదారుని పేరు : K. Venkataramana
గ్రామం / మండలం :
సంబంధిత కార్యాలయం : D' E-Section.
23 DEC 2024
నాగర్‌కర్నూల్-509 209

జిల్లాలోనే మొట్టమొదటి రిజిస్ట్రేషన్ చేసుకున్నాను..



ధరణి కొత్తగా ప్రారంభించినప్పుడు నాగర్ కర్నూల్ జిల్లాలోనే మొట్టమొదటి రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. మొదట్లో ధరణి ఆపరేటర్ పొరపాటు వల్ల నా పేరు, మా తండ్రి పేరు తప్పులుగా ముద్రించడం జరిగింది. దీనిపై కలెక్టర్ కార్యాలయానికి, ఆర్డీఓ కార్యాలయానికి ఎన్నిసార్లు తిరిగినా, మొర పెట్టుకున్నా ప్రజావాణిలో కలిసినా ఇప్పటివరకు తప్పులు సరిదిద్దుకునే అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికై నా భూభారతి ప్రారంభించినప్పుడు తప్పుల ను సరిదిద్దే విధంగా చొరవ చూపా లని రెవెన్యూ అధికారులను కోరుతున్నాను.

- కుందేళ్ళ వెంకటరమణ, మర్రిపల్లి గ్రామం.

శుద్ధమైన నీటిని అందించడమే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు శుద్ధమైన నీటిని అందించడమే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు రూ.3లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మంచినీటి ప్లాంటును ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని, గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. తాగునీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయమని, అలాంటిది మనం తాగేనీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఇక్కడ సమస్య ఉన్న స్పందించి ఐక్యత ఫౌండేషన్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. గ్రామ సమస్యలను దృష్టికి తెచ్చిన 15 రోజుల్లోనే సమస్య పరిష్కరించి గ్రామస్తుల దాహార్తి తీర్చిన రాఘవేందర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్ సాగర్, రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు, మురళీ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 40 ఏండ్లకు ఒక్కటైన 1984-85 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు



నవతెలంగాణ-బిజినేపల్లి

వారంతా చిన్ననాటి బాల్యమిత్రులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. మరికొందరు వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెంలోని తోటపల్లి సుబ్రమణ్యం మెమోరియల్ హైస్కూల్ (ఆదర్శ హైస్కూల్)లో 1984-85 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం చదువుకున్న పాఠశాల ఆవరణలో 40ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. సమ్మేళనం అద్యంతం ఆత్మీయ పలకరింపులు, అలింగనాలు, భావోద్వేగాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కె.హనుమంత్ రావు, గాడి సురేందర్లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. 70 మంది పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరడంతో సందడి నెలకొంది. ఒక్కొరిక్కారు పరిచయం చేసుకుంటూ ఇప్పటి నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్‌లో బంధించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ గౌడ్, గంధం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ పాషా, రవిలు మాట్లాడుతూ చిన్నప్పుడు తరగతి గదిలో తోటి స్నేహితులతో, గురువులతో చేసిన చిలిపి చేష్టాలను గుర్తు చేసుకొని నవ్వుకున్నారు. అంతకు ముందు పాఠశాల వ్యవస్థాపకులు సుబ్బయ్య అయ్యగారి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. సుబ్బయ్య పెట్టిన జ్ఞాన బిక్షతోనే ప్రస్తుతం ఉన్నతస్థాయిలో ఉన్నామని విద్య నేర్పిన గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. పూర్వ విద్యార్థులు పుల్లారెడ్డి, శ్రీనివాస్ శర్మ, ఈశ్వరయ్య, సుందర్ రావు, నాగిరెడ్డి, శ్రీనివాసులు, నాగమణి, కల్పన, వరలక్ష్మి, వసుందర, జయమ్మ, కాగితాల మురళి, సత్యం, విజయభాస్కర్ రెడ్డి, కమ్రుద్దీన్ తదితరులు ఉన్నారు.

చిన్నప్పటి మధుర స్మృతులు గుర్తొచ్చాయి..



చిన్నప్పటి మధుర స్మృతులు గుర్తొచ్చాయి. ఎక్కడెక్కడి నుంచో వచ్చి పాలెం సుబ్బయ్య పాఠశాలలో చదువుకొని ఇన్నేళ్ళకు అదే బడిలో బాల్య మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉంది. చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ నేర్పిన గురువులు దొరకడం మా అదృష్టం. ఇప్పటి నుంచి స్నేహితులందరం టచ్‌లో ఉంటాం.

- శ్రీనివాస్ గౌడ్, పూర్వ విద్యార్థి, మాజీ ఎంపీపీ బిజినేపల్లి.

ఎంత ఎదిగిన చిన్నప్పటి స్నేహితుల కలిస్తే బాల్యంలోకి వెళ్తా..



40 ఏండ్ల తర్వాత చిన్నప్పుడు కలిసి చదువుకున్న చిన్నప్పటి స్నేహితులను కలిస్తే మాత్రం బాల్యంలోకి వెళ్తా, అప్పుడు చేసిన తుంటరి పనులు గుర్తు చేసుకొని ఆటపట్టించుకుంటాం. ప్రస్తుతం జీవన ప్రయాణంలో నిత్యం బిజీగా ఉన్నా తీరిక చేసుకొని చదువుకున్న పాఠశాల నీడల్లోనే బాల్య మిత్రులను కలుకోవడం మర్చిపోలేని మధుర జ్ఞాపకంగా మనో ఫలకంపై ఉంటుంది.

- నారదాసు రవి, పూర్వ విద్యార్థి, ఆర్టిస్ట్, దిల్‌సుఖ్‌నగర్.

కలలో కూడా కలకన్నలేదు చిన్నప్పటి మిత్రులను కలుసుకుంటానని..



పదో తరగతి పూర్తయి 40 ఏండ్లు దాటింది. ఇప్పుడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించాలని స్థానికంగా ఉన్న స్నేహితులు అన్నప్పుడు ఎవ్వరోస్తారని అనుమానం ఉండేది. కాని ఈరోజు చూస్తే నేను కలలో కూడా కలకన్న లేదు చిన్నప్పటి మిత్రులను కలుసుకుంటానని, కానీ మిత్రులను చూశాకా నోట మాట రాలేదు. ఈ ఆనందం వెల కట్టలేనిది. తరగతిలో ఒకే బెంచ్‌పై కూర్చొని ముచ్చట్లు పెట్టిన స్నేహితులతో మరోసారి మనుస్సు విప్పి మాట్లాడుకునే అవకాశం దక్కింది.

- గంధం వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థి, వ్యాపారవేత్త, పాలెం.

విభేదాలు విస్మరించి నియోజకవర్గం కోసం కృషి చేయాలి

- పలువురు వక్తల పిలుపు



నవతెలంగాణ-ఆత్మకూరు

విభేదాలు విస్మరించి నియోజకవర్గం కోసం కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అమరచింత మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ మురళీధర్ రెడ్డి ప్రాథమిక పాఠశాలలో అమరచింత నియోజకవర్గం సాధించుకున్నామనే అంశంపై రాజకీయ సామాజిక, అఖిలపక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అధ్యక్షత వహించగా పలువురు తమ అభిప్రాయాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ అడ్వకేట్ జనరల్ పట్టణవాసి దేశాయి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాల ఏర్పాటు ఒక పద్ధతి, ఒకవైపు నుంచి కొన్ని గ్రామాల ఏర్పాటుతో ప్రభుత్వం చేస్తుందని, వాటిలో అతిపెద్ద పట్టణాన్ని నియోజకవర్గంగా ప్రకటిస్తుందని, నియోజకవర్గ ఏర్పాటు గురించి తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం అనగా ఉమ్మడి మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇదివరకు నియోజకవర్గం గురించి పెరిగే విషయంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం ప్రస్తుతం 2026 వరకు మార్పు చేయకూడదని, వాటిని పెంచే అవకాశం లేకపోవడంతో నియోజకవర్గాల సంఖ్య పెంచలేదు. 2026 లో పెరిగే అవకాశముంది. ప్రస్తుతం మన పాత నియోజకవర్గం అమరచింత ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంపీ, ఎమ్మెల్యేలు అందుబాటులో ఉన్నారు. అందరూ రాజకీయ నాయకులు సంఘటితంగా ఐక్యమత్యముతో వారి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమిష్టిగా రాజకీయాలకు అతీతంగా కలిసి నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. అంతే కాకుండా ఒక ఊరుతో మరొక ఊరుతో అభివృద్ధిలో పోటీ పడాలన్నారు. పీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర సంఘం చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పాటుపై రాష్ట్ర అధినేతల దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు. అమరచింత అంటేనే పోరాటాల గడ్డగా పేర్కొన్నారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ పోయి న్యాయం కోసం పోరాడుతున్న వ్యక్తులు గల పట్టణంగా పేరు గాంచినదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి, పార్టీల నాయకుడు, సామాజిక కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమావేశం

నవతెలంగాణ-తాడూర్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమావేశం ఆదివారం నిర్వహించారు. జిల్లా డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ సమావేశానికి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై పంచాయతీ కార్యదర్శులకు, సర్వే సిబ్బందికి సమావేశం నిర్వహించి సర్వేను లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి త్వరగా పూర్తి చేయాలని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ రామ్మోహన్, ఎంపీడీవో ఏ.ఆంజనేయులు, ఎంపీఓ బ్రహ్మాచారి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కే.రాధా కుమారికి డాక్టరేట్



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ అటానమస్ కళాశాల పాలెం నందు ఆంగ్ల అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కే.రాధాకుమారి ఆంగ్లంలో డాక్టరేట్ సాధించినది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షహరాన్పూర్ పట్టణంలో గల గ్లోకల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ అవినీష్ జునేజ పర్యవేక్షణలో 'ఎగ్జామినింగ్ ఇండియనైజేషన్ ఆఫ్ ఇంగ్లీష్ ఇన్ సోషియో లింగ్విస్టిక్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్' అంశంపై చేసిన ప్రత్యేక పరిశోధనకు కే.రాధాకుమారి గ్లోబల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాలెం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఆమెను ప్రశంసిస్తూ అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన మన్నేమోని వెంకటస్వామి గత కొన్ని రోజుల క్రితం స్పృహ తప్పి మృతి చెందాడు. ఆదివారం వారి కుటుంబాన్ని దూరెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వడ్డే రామలక్ష్మణ్, ఆంజనేయులు, సుబ్బయ్య, రాంబాబు, వెంకటస్వామి, శ్రీను, మాజీ వార్డ్ నెంబర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగి వేమన జయంతి



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలోని రెడ్డి సేవా సమితి భవనంలో ఆదివారం ప్రజా కవి, సంఘసంస్కర్త యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. వేమన చిత్రపటానికి పూలను అర్పించి నివాళులర్పించారు. సమాజాన్ని చైతన్యం చేయడానికి యోగిగా మారిన వేమన సరళమైన మన యాస భాషలో పద్యాలు రచించిన మహనీయుడని ఆయన సేవను కొనియాడారు. కార్యక్రమంలో మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, కొత్త చిన్న జంగి రెడ్డి, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, కట్ట మల్లారెడ్డి, కొత్త అచ్యుతారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సుమతి, సునీత, రామచంద్రమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి





నవ తెలంగాణ - నారాయణపేట

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 25 వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్ కోసం సకలజనుల సంక్షేమం కోసం జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణ గారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని, భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని, వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు. ఈ నెల 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొం దిస్తామన్నారు. 25న సంగారెడ్డి పట్టణంలో పీఎస్ఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలన్నారు. జిల్లాలో కోటకొండ, గార్ల పహాడ్, కానుకుర్తి గ్రామలను వెంటనే మండలాలుగా ప్రకటించాలని అన్నారు. ఈ బహిరంగసభకు నారాయణపేట జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని, మహాసభల నిర్వహణ కోసం ప్రజలు తమ హార్థిక ఆర్థిక సహకారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రామ్, అంజిలయ్య గౌడ్, సీపీఎం జిల్లా నాయకులు కాశప్ప, నరహరి,పవన్ పాల్గొన్నారు.

దామరగిద్ద మండలం ఉడుమల్‌గిద్దలో..

జనవరి 25 నుండి 28 వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ప్రకాష్, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు, సీపీఐ(ఎం) గ్రామ నాయకులు డీ.గోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఉడుమల్ గిద్ద గ్రామంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల్ నాయకులు డీ.భీంషప్ప మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, రైతులు, కూలీలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, పీ.హనుమంతు, కాశప్ప, ఎస్. పెంటప్ప, రాజు, తాయప్ప, లడ్డు, ఎండి అలి, కే. హనుమంతు వామపక్ష అభిమానులు, ప్రజాస్వామ్యవాదులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌లు డ్రైవింగ్ చేస్తే ..

చట్ట ప్రకారం చర్యలు తప్పవు

• ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి



నవతెలంగాణ - మక్తల్

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. రోడ్డు భద్రత మహోత్సవాలు సందర్భంగా ఆదివారం మక్తల్ పట్టణంలో ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ వినియోగించుకున్న, మైనర్ డ్రైవింగ్ చేసిన, నెంబర్ ప్లేట్ లేకున్నా, వాహనాలకు సరైన పత్రాలు లేని 18 వాహనాలు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కింది సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్ఐ సూచించారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపరాదు, మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదు ఇచ్చినచో రైడర్, ఓనర్ మీద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాంగ్ రూట్‌లో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, వాహనాలపై ఉన్న పాత పెండింగ్ చలాన్స్‌లు విధిగా క్లియర్ చేసుకోవాలని, లేనిచో వాహనాలు ,ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్‌ని ఎక్కించినచో కేసులు నమోదు చేసి ఆటోలను సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని ఎస్ఐ తెలిపారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

• తహసీల్దార్ చింతారవి



నవ తెలంగాణ - ఊట్కూర్

అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ చింతారవి హెచ్చరించారు. శనివారం రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలించి డంప్ చేస్తున్నారనే ఫిర్యాదు పై తహసీల్దార్ మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్‌తో కలిసి ఆదివారం ఇసుక డంప్ చేసిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంప్ చేసిన ప్రాంతం కర్ణాటక రాష్ట్రంలోని చీలేరు పరిధిలో ఉన్నందున సీజ్ చేయడం కుదరదని అన్నారు. చిలేరు తమ పరిధిలో రాదన్నారు. మండలంలో ఎక్కడ కూడా అక్రమం గా ఇసుక తరలించినట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికైనా ఇసుక అవసరం ఉంటే మన ఇసుక మన వాహనం ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - మరికల్

నవ తెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి స్వగృహ ఆవరణలో నవతెలంగాణ రిపోర్టర్ ఆర్ భీమరాజుతో కలిసి ఆదివారం ఆవిష్క రిం చారు. అనంతరం జిల్లా నాయకులు సూర్య మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలపై ప్రజల గొంతును, వినిపిస్తూ పరిష్కార మార్గాలలో నవ తెలంగాణ ముందుకు కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత నవ తెలంగాణగా ఏర్పడి నటువంటి దినపత్రిక నిత్యం ప్రజలకు, ప్రభుత్వాలకు, వారధిగా, ఉంటూ వార్తలు రాయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీ. వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, పెంట మీద సత్యన్నా, కె ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, జె మల్లయ్య, టేషన్ రఘు, దండు రాములు, పీ. రామకృష్ణ, మంగలి రఘు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, బీ. నాగరాజు, 449 భూ బాధితులు పాల్గొన్నారు.

నిరూపయోగంగా ప్రయాణ ప్రాంగణం

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- లక్షల ప్రజాధనం వృథా..
- తాత్కాలికంగా బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల వేడుకోలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ చెక్‌పోస్ట్ వద్ద దాదాపు 20 సంవత్సరాల క్రితం ప్రయాణికుల అవసరాల నిమిత్తం ఆర్టీసీ ప్రయాణ ప్రాంగాణంను ఏర్పాటు చేశారు. ఊట్కూర్ గ్రామానికి దూరంలో ఉండడంతో ప్రయాణికులు ఇక్కడికి రావడానికి ఆసక్తి చూపటం లేదని సాకుతో వాటిని అలాగే వదిలేశారని విమర్శలు లేకపోలేదు. గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రయాణికులు చెట్ల కింద, హోటల్, డబ్బాల చాటున నిలబడి బస్సుల కోసం ఎదురుచూసి ప్రయాణం చేసే పరిస్థితి నెలకొంది. దీంతో ఎండాకాలం ,వర్షాకాలాల్లో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. ప్రయాణ ప్రాంగణం కిటికీలు పగిలిపోయాయి. చెత్తపై కప్పు ఊడిపోయే స్థితిలో ఉన్న వీటిని ఆర్టీసీ అధికారులు, పాలకులు గాని పట్టింపు లేని కారణంగా దిష్టిబొమ్మగా దర్శనమిస్తోంది. నిరుపయోగంగా మారిన ప్రయాణ ప్రాంగణం వైపు సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రయాణికులు, స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో లక్షలాది రూపాయలు వేచించి నిర్మించిన ప్రయాణ ప్రాంగణం పశువుల పాకగా మారి అధ్వానంగా తయారైంది. ఊట్కూర్ గ్రామంలో విద్యార్థులు, ఉద్యోగులు , వృద్ధులు , వికలాంగులు, వ్యాపారస్తులు రోడ్డుపైనే చెట్ల కింద డబ్బాల చాటున ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బస్సుల కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొన్నది. నిత్యం వందలాది మంది మక్తల్ , నారాయణపేట, రాయిచూర్ , మరికల్ , మహబూబ్‌నగర్ , హైదరాబాద్ తదితర పట్టణాలకు ప్రయాణిస్తుంటారు. ఎండాకాలం ప్రారంభం కావస్తుండడంతో ప్రయాణికులకు మరింత ఇబ్బందికరంగా మారే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా మారి శిథిలమై పోతుంటే పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ నిర్వహణ లోపంతో దాదాపు 20 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రయాణ ప్రాంగణంను నిరుపయోగంగా వదిలేశారన్న విమర్శలు మండల ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రయాణ ప్రాంగణం వైపు ఆర్టీసీ అధికారులు పూర్తిస్థాయిలో కన్నీ ఎత్తైన చూడకపోవటంతో లక్షలాది రూపాయల వెచ్చించి నిర్మించిన భవనం వృథా అవుతోందని మండలం ప్రజలు ఆరోపిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మండల కేంద్రంలో ప్రయాణికుల ఇబ్బందులు తప్పటం లేదని , పాలకులు మారుతున్న తమ సమస్యలు మాత్రం సమస్య గానే మిగిలిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా సమస్య పరిష్కారం అవుతుందని ప్రయాణికులు, గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థలాన్ని గుర్తించి బస్సు షెడ్ మాదిరిగా ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులను దూరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేయాలి..



గతంలో నిర్మించిన ప్రయాణ ప్రాంగణం వినియోగంలోకి తీసుకురావాలి. బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని వచ్చేవరకు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి తాత్కాలిక బస్సు షెడ్ ఏర్పాటు చేయాలి.

- నారాయణ, సీఐటీయూ మండల కన్వీనర్.

వినియోగంలో తీసుకోరావాలి..



బస్టాండ్ భవనం నిరుపయోగంగా మారిపోయింది. దీంతో లక్షల వెచ్చించి నిర్మించిన ప్రజాధనం వృథాగా మారింది. పాలకులు, సంబంధిత అధికారులు బస్‌షెల్టర్‌ను వినియోగంలోకి తీసుకురావాలి. అంతవరకు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి గ్రామంలో స్థలాన్ని గుర్తించి తాత్కాలిక బస్సు షెడ్ ఏర్పాటు చేయాలి.

- నారాయణ, సామాజిక కార్యకర్త , ఊట్కూర్.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - నారాయణపేట

1990 - 91 సం.10 వ తరగతి పూర్వ విద్యార్థులు తాము చదివిన నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం కలుసుకొని ఒకరికి ఒకరూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. తాము చదివిన పాఠశాలలో కలుసుకుని చిన్ననాటి గుర్తులను జ్ఞాపకం చేసుకొని ఈ సందర్భంగా

సంతోషం వ్యక్తం చేశారు. ఇలా కలుసు కోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఒకరి కొకరు ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగాలను గుర్తు చేసుకొని నాటి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. వీరితో పాటు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. గురువులకు పాదాభివందనం చేశారు.

కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

• తాజ్ దక్కన్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చర్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సలీం



నవ తెలంగాణ - ఊట్కూర్

చిన్నపెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కంప్యూటర్ నైపుణ్యం వైపు అడుగులు వేయాలని తాజ్‌దక్కన్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చర్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్‌సలీంనవాబ్ అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రంలో ఉచితంగా కంప్యూటర్ కోర్స్ నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మక్కా మసీద్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ నేర్చుకోవటం తప్పనిసరిగా మారిం దన్నారు. విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరూ నేర్చుకోవలసిన అవసరం ఉందన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే ఉద్యోగం ఎక్కడైనా సాధించుకోవచ్చని సూచించారు. వీటిని దృష్టిలో ఉంచుకొని తాజ్ దక్కన్ ఎడ్యుకేషన్ అండ్ కల్చర్ సొసైటీ మహబూబ్ నగర్ ద్వారా మహిళలు, యువకులు అందరిని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా ఊట్కూర్‌లో కంప్యూటర్ నేర్చుకోవడానికి కంప్యూటర్ సెంటర్‌ను గతంలో ప్రారంభించడం జరిగిందన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కంప్యూటర్ సెంటర్‌లో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ కోర్స్ నేర్చుకోవడానికి ఉపయోగించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తాజ్ దక్కన్ ఎడ్యుకేషన్ అండ్ కల్చర్ సొసైటీ (మహబూబ్ నగర్) జైన్ సెక్రెటరీ మొహమ్మద్ గౌస్, అబ్దుల్ , రహిమాన్ , కంప్యూటర్ సెంటర్ అధ్యక్షులు కాజీమ్ హుస్సేన్ , మన్సూర్ అలీ , హజ్ సొసైటీ నారాయణపేట జిల్లా మెంబర్ మునీర్ అహ్మద్ (ఫుట్ పాక్) నజీర్ అహ్మద్,ఖాదర్ (కర్నూల్) హసన్ సాబ్ , కంప్యూటర్ కరస్పాండెంట్ సమీర్‌తో పాటు కంప్యూటర్ కోర్స్ పూర్తి చేసిన వారు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

• ఎస్ఐ గాయత్రి



నవ తెలంగాణ - నారాయణపేట

వాహనదారులు తమ వాహనాలకు సంబం ధించిన పెండింగ్ చలాన్లను చెల్లించాలని ఎస్సై గాయత్రి అన్నారు. ఆదివారం నారాయణపేట పట్టణంలో వాహనాల తనిఖీ చేపట్టారు. చలాన్లను పరిశీలించి పెండింగ్ ఉన్న చలాన్లను వాహనదారుల నుంచి వసూలు చేశారు. మొత్తం ఏడు డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, 15 వాహనాలకు రూ.17,550ల చలాన్స్ విధించడం జరిగిందని, పెండింగ్‌లో ఉన్నాయి 47 చలన్స్‌కి రూ.14 వేలు కట్టించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గాయత్రి మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి అన్ని రకాల పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ - మరికల్

ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి సోమవారం మరికల్ మండలంలో పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్యా మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నమూనా భవనానికి ఎమ్మెల్యే మండల కేంద్రంలో శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్‌నాయకులు, కాంగ్రెస్‌కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఫిబ్రవరి 2న పూసల్‌పహాడ్ టాలెంట్ టెస్ట్

• షేర్ కృష్టారెడ్డి



నవతెలంగాణ - మరికల్

పూసలపాడు టాలెంట్ టెస్ట్ జిల్లాలో 2024 - 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ఫిబ్రవరి 2వ తేదీన జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించ తలపెట్టినట్లు నిర్వాహకులు శేర్ కృష్టారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 22 సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ నిరాటంకంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈ టెస్ట్ విజయవంతంగా నిర్వహించుటకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పూర్తి సహకారం అందిస్తున్నారని ఈ సహకారం ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని, ప్రతి పాఠశాల ఉపాధ్యాయ బృందానికి విన్నవించారు. ఈ టెస్ట్ ప్రతి సబ్జెక్టు నుంచి 25 ప్రశ్నలతో మొత్తం 150 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలను,150 మార్కులతో నిర్వహిస్తున్నట్లు జిల్లా టాపర్లుగా నిలిచిన వారికి నగదు బహుమతులు, పాఠశాల టాపర్లుగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

21 నుంచి 24 వరకు గ్రామసభలు

నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల జాబితాలు గ్రామసభలో ఆమోదం తెలుపుట గురించి షెడ్యూల్ ప్రకారం.. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ధనంజయ గౌడ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. 21న మండలంలోని పగిడిమారి కొల్లూర్ పెద్ద జట్రం ఉదయం 9 గంటలకు, అలాగే అమీన్పూర్, సమస్తపూర్, అవుసలోనిపల్లి గ్రామాలలో మధ్యాహ్నం 2గంటలకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 22న మొద్దుంపూర్, నాగిరెడ్డిపల్లి, పెద్దపొర్ల, నిడుగుర్తి గ్రామాలలో ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు ఎర్గట్‌పల్లి , మల్లేపల్లి, లక్ష్మీ పల్లి , కొత్తపల్లి లలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న ఉద యం 9 గంటలకు పులిమామిడి , ఊట్కూర్ , ఎడవెల్లి , తిమ్మారెడ్డిపల్లి తండా లో, ఈ నెల 24న 9 గంటలకు బిజ్వార్ , వల్లంపల్లి , చిన్న పొర్ల గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో జరిగే గ్రామ సభలకు అధికారులుగా ఎంపీడీవో ధనంజయ గౌడ్ , తహసీల్దార్ చింతా రవి, గణేష్ రెడ్డి , ఎంపీఓ ఎంఎల్ఎన్ రాజు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, గ్రామపెద్దలు హాజరుకావాలని కోరారు.

నేడు ఇందిరమ్మ నమూనా ..

మోడల్ హౌస్ నిర్మాణకి భూమి పరిశీలన



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు.. ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నమూనా ప్రకారం నిర్మించాలని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఇల్లు నిర్మాణం ప్రభుత్వం డిజైన్ నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీ. వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్, కే అంజనేయులు, గొల్ల కృష్ణయ్య, పి రామకృష్ణ, పి సత్తయ్య చెన్నయ్య, వి నాగరాజు, కురుమప్ప ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
సోమవారం | జనవరి 20, 2025 | www.navatelangana.com

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జారీ చేసిన ప్రకటనలో కలెక్టర్ నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ప్రజలు ఆందోళన చెందకుండా ఉండేం దుకు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, మున్సిపాలిటీలు, కలెక్టర్ కార్యాల యంలో నిరంతరంగ ప్రజా పాలన కేంద్రాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందేవరకు ఈ ప్రక్రియ కొనసా గుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే గ్రామసభలలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాలను అమలు పరచడం జరుగుతుందని స్పష్టం చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కే.టీదొడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి లబ్ధిదారులకు అందజేశారు. స్వామికి చికిత్స నిమిత్తం రూ. 60వేలు, కుర్వ తిప్పయ్యకు రూ. 30 వేలు, లింగమ్మకు రూ.9వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవ సాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చక్రధర్ రావు, హరిప్రసాద్ గౌడ్, నజీర్, అభిలాష్, కురుమన్న, చంద్రశేఖర్ , రామాంజనేయులు, తుమ్మల నర్సింహులు , నాగేంద్ర యాదవ్, కొత్త గణేష్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్



నవతెలంగాణ - ధరూర్

ఆన్‌లైన్, సైబర్ మోసాల పట్ల యువత, ప్రజలు అప్రమత్తం ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ఇటీవలి కాలంలో జోగులాంబ గద్వాల జిల్లా తో పాటు వివిధ ప్రాంతాలలో పలు ఆన్‌లైన్ యాప్ లో పెట్టుబడి పెడితే రోజు వారీగా అత్యధిక డబ్బు వస్తుందనే ప్రచారంతో చాలామంది చదువుకున్న యువత, ఉద్యోగులు, సామాన్యులు లక్షలాది రూపా యలు పెట్టి మోసపోతున్నారని, ఆన్ లైన్ బెట్టింగ్, గేమ్ వంటి చెడు ప్రభావాలకు అల వాట్లను విడిచి మంచి నడవడిక లతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ పెట్టుబడి పెట్టిన తర్వాత యాప్‌లు పని చేయడం లేదని మోసపో యామని గ్రహించి ఎటు చెప్పుకో లేక, ఫిర్యాదు చేయలేక లోలోపల కృంగి పోతున్నారని, సైబర్ క్రైమ్ 1930 కి ఫోన్ చేయడం అఫిషియల్ నెట్ సైట్ లో లేదా స్థానిక పోలీసు స్టేషన్‌లలో నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఎక్కువ మధ్యతరగతి కుటుంబంలో రూపాయి రూపాయి కూడ బెట్టుకొని ఎక్కువ డబ్బు వస్తుందని ఆశపడి పెట్టుబడి పెట్టాక మోసపోయామని గ్రహించి కుటుంబ సభ్యులతో చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకున్న వార్తలు ఎన్నో చూస్తున్నామని అన్నారు. కుటుంబ పెద్దలు తమ పిల్లలు చేస్తున్న కార్యకలాపాలపై నిఘా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

దోర్నాలలో దద్దరిల్లిన.. లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల ఆటపాట

- రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పుస్వామి కళాబృందం



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ఆదివారం ధరూర్ మండలం దోర్నాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్.డప్పు స్వామి లక్ష డప్పులు వెయ్యి గొంతులు స్టేట్ కోఆర్డినేటర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌చార్జ్ కళాబృందం ద్వారా ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో విద్యా, ఉద్యోగ పరంగా జరుగుతున్న నష్టాలను ఆట పాటలతో వివరించారు. సింగర్ మానస చక్కటి పాటలతో సభికులను ఆకట్టుకున్నారు. అంతకుముందు బాబా సాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, జిల్లా గౌరవ సలహాదారులు డ్యాం వెంకటన్న మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు అశోక్ మాదిగ, కన్న మాదిగ, జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరశురాం మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్వారం ఎస్. తిరుమలేష్, ధరూర్ మండల ఇన్చార్జి చింతరేవుల ఆంజనేయులు మాదిగ, ధరూర్ శ్రీనివాస్ మహారాజ్, డప్పు కళాకారుడు షఉటింగ్ ఆంజనేయులు, దోర్నాల ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జన్న, నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభోగంగా జంబూ సవారీ

నవతెలంగాణ - క్రిష్ణా

క్షీరాలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు జంబు సవారితో ఆదివారం అంగరంగ వైభవంగా ముగిశాయి. మండల కేంద్రంలోని వెలసిన క్షీరలింగేశ్వర స్వామి మహోత్సవాలు, 75వ పుణ్య తిథి వజ్రోత్సవాలు తేదీ 13 నుంచి ప్రారంభమై ఆదివారంతో ముగిశాయి, గజరాజు మీద అంబారి ఉంచి అందులో వెండి క్షిరాలింగేశ్వర స్వామి విగ్రహాన్ని మఠం ఆవరణ నుంచి గ్రామ పురవీధులలో ఊరేగించారు. గజరాజుతో పాటు వివిధ కళాలతో కూడిన డప్పు, భజంత్రీలతోలపాటు మహిళలు కుంభ కలసలతో కొనసాగి ప్రత్యేకంగా ఆకర్షించారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతులు , వృషబలింగేశ్వర మహాస్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జాతర ఉత్సవాలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల భక్తులు, చుట్టు పక్కల గ్రామాలప్రజలు వేలాదిగా భక్తజన సందోహం తరలివచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



మందకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు తగదు : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ - ఆత్మకూరు

మందకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని వెంటనే అరెస్టు చేయాలని ఆదివారం స్థానిక సీఐ శివకుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని అరెస్టు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు శ్రీనివాసులు, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అజ్జపాగా లక్ష్మణ్ మాదిగ, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుముల సోంబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజ్జపాగా మాసన్న, కట్టెలమండి రాజు, ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, రేవల్లి శ్రీను, బాబు జగ్జీవన్ రామ్ సంఘ అధ్యక్షుడు టి జానకి రాములు, ఆత్మకూరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎనుముల కిషోర్ పాల్గొన్నారు.

బహిరంగసభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ

నవతెలంగాణ - ధరూర్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభల సందర్భంగా ఈ నెల 25న నిర్వహించే బహిరంగసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద మహాసభలకు సంబంధించి వాల్‌పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వివక్ష అంటరానితనం, అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నికరబద్ధంగా నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని , భూమి లేని పేదలందరికీ భూ పంపిణీ చేయాలని, బహుజనులకు జనాభా ప్రాతిపాదిక నిధులను కేటాయించి వారి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేస్తూ ప్రణాళిక బద్ధంగా ఉద్యమాలను చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘ వులు, సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని పేర్కొ న్నారు. 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభలలో

గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొం దిస్తా మని తెలిపారు. 25న ఐబీ నుంచి ప్రజా ప్రదర్శన ప్రారంభమై సంగారెడ్డి పట్టణ పురవీధులలో ప్రజా ప్రదర్శన చేస్తూ పీఎస్ఆర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగసభకు జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని, మహాసభల నిర్వహణ కోసం ప్రజలు తమ హార్థిక , ఆర్థిక సహకారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవదాసు , మేకల నరసింహులు, మోష , తిమ్మప్ప, ప్రవీణ్ , వినయ్ , నరసింహ , గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులందరికీ రైతు భరోసా, రుణమాఫీ ఇవ్వాలని, లేనిచో చెల్లించేవరకు వదిలిపెట్టమని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య అన్నారు. ఆదివారం అయిజ మున్సిపాలిటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో గ్యారెంటీలన్నీ అమలు చేస్తామని ఢిల్లీకి పోయి రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణను ఉద్ధరించలేనివారు.. ఢిల్లీని ఉద్ధరిస్తారా అని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేయకుండగా, రైతు భరోసా ఇవ్వకుండా, ఆడబిడ్డలకు నెలకు రూ.2500 చొప్పున ఖాతాలో వేయకుండా, రూ.4 వేల పింఛను అందించకుండా స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీస్తామని అన్నారు. ఆరు గ్యారెంటీలు ఏడికి పోయిన అవని నిలదీసే పరిస్థితి ఖచ్చితంగా వస్తుందని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీని కూడా అమలు చేయని సీఎం ఢిల్లీకి వెళ్లి అక్కడ గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత తనదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాట్లు వేసే టప్పుడు రైతుబంధు పైసలు పడితే.. కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు మాత్రమే వేయడం రైతులను మోసగించడమేనని, అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు నిస్సిగ్గుగా మాట మార్చడం వక్రబుద్ధి బయట పడిందని అన్నారు. భవిష్యత్తులో ఇచ్చిన హామీ రుణ మాఫీ, రైతు భరోసా వేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు పంచుతామని, లేని పక్షంలో స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ నాయకులను తిరగని వ్వకుండగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, మాజీ ప్రెసిడెంట్ కురువ విరేష్, మాధవ్ రాముడు తదితరులు ఉన్నారు.

పేదలకు ఇండ్లు, రేషన్‌కార్డులు అందించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గుంగళ్ళ రంజిత్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఇండ్లులేని నిరుపేదలకు, రేషన్ కార్డుల మంజూరు విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ విషయాలు సేకరించి నిజమైన అర్హత కలిగిన పేదలకు లబ్ధిచేకూరేలా సంక్షేమ పథకాలు అందించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగల్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధికారులు నిజమైన పేదలకు, అర్హులకు ఇండ్లను, రేషన్‌కార్డుల మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి ఎలాంటి రాజకీయ ఒత్తిడీలకు తలోగ్గకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, అప్పుడే ప్రభుత్వం చిత్త శుద్ధి తెలుస్తుందని అన్నారు. జిల్లాలో అధికారిక పార్టీ గ్రూపుల తగాదాల వల్ల అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు అందకపోతే మాత్రం నడిగడ్డ హక్కుల పోరాట సమితి పేదల తరఫున పోరాడు తుందన్నారు. గ్రామాలలో వాస్తవ విషయాలు సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మరానన్న ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు నడిగడ్డ హ క్కుల పోరాట సమితి నాయకులు రంగస్వామి, చిన్న రాముడు,భూపతినాయుడు,కుమ్మరినాగేశ్ పాల్గొన్నారు.

వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరి

- మక్తల్ సీఐ చంద్రశేఖర్

నవతెలంగాణ - మక్తల్

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. మక్తల్ పట్టణంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 23 వాహనాలను పట్టుకుని సీజ్ చేయడం జరిగిందని మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... వాహన దారులు వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలని, కొంతమంది నేరగాళ్లు నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో దొంగతనాలకు పాల్పడు తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని అన్నారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా వాహనాలకు నెంబర్ ప్లేట్లు ఉండాలని , లేని ఎడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని , మద్యం సేవించి వాహ నాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు

నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయో గించరాదని ,ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. వాహన దారులు తప్ప కుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పలు సూచ నలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహన దారులు రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయా ణించరాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదని అన్నారు.

ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించు కోవా లన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడ రాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



మాలమహానాడు జాతీయ అధ్యక్షుడిని అరెస్ట్ చేయాలి : ఎమ్మార్పీఎస్





నవ తెలంగాణ - గట్టు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం గట్టు ఎస్సై కేటీ మల్లేష్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటం జరుగుతున్న నేపథ్యంలో హక్కులు సాధించుకునే దిశగా ఉవ్వెత్తున ఉద్యమం కొనసాగుతున్న సమయంలో జీర్ణించుకోలేని మాల మహా నాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి జనవరి 19, 2025 మాట్లాడుతూ... ఎస్సీ కుల వర్గీకరణకు మందకృష్ణ మాదిగ మాట్లాడితే కొట్టి చంపుతామని బహిరంగ ప్రకటన చేసి, మందకృష్ణ మాదిగపై కుట్రపూరితంగానే బహిరంగ ప్రకటన చేసిన పసుల రామ్మూర్తి అరెస్టు చేయాలని, ఆయన్ని అరెస్ట్ చేసేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని అరెస్టు చేసి, శిక్షించాలని ఎమ్మార్పీఎస్ కేటీ దొడ్డి మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం కే టి దొడ్డి మండలం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రఘునాథంకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటం జరుగుతున్న నేపథ్యంలో హక్కులు సాధించుకునే దిశగా ఉవ్వెవ్వుత్తున ఉద్యమం కొనసాగుతున్న సమయంలో జీర్ణించుకోలేని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి జనవరి 18, 2025 న పత్రిక ముఖంగా ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణ మాదిగ మాట్లాడితే కొట్టి చంపుతామని , మందకృష్ణ మాదిగపై కుట్రపూర్తిగానే బహిరంగ ప్రకటన చేసిన పసుల రామ్మూర్తి అరెస్టు చేసేదాకా ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గువ్వలదిన్నె అధ్యక్షులు కె మాశప్ప సీనియర్ నాయకులు మసీదు తాయప్ప, గోపి తదితరులు పాల్గొన్నారు.

పండుగ పేరిట ఆర్టీసీ దోపిడీ

- ప్రయాణికులు

నవ తెలంగాణ - జోగులాబ గద్వాల

పండుగ పేరిట ఆర్టీసీ ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తుందని ఓ ప్రయాణికుడు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదివారం గద్వాల నుంచి హైదరాబాదుకు రూ.360ల ఛార్జీని రూ.500 (అదనంగారూ.140) పెంచి వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. చాలామంది ప్రయాణికులు రూ. 500 పెట్టి టికెట్ కొనలేక బస్సు దిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులకు ముందస్తు సమాచారం తెలపకుండా బస్ చార్జీలు పెంచిన గద్వాల్ డిపో మేనేజ్మెంట్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు. ఈ విషయాన్ని ప్రయాణికులు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అందుకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు చెప్పడం కోసమెరుపు.

హెచ్‌ఎంపై దాడి చేసిన వారిని .. కఠినంగా శిక్షించాలి

- పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ - నారాయణపేట

పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆదేశాల మేరకు.. సోమవారం పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గత నెల 23 న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కంబళ్ల పల్లి రాములుపై కొందరు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా దాడీ చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాడీని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ.వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతిలు ఖండించారు. ఇందుకుగాను సోమవారం జిల్లా లోని ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జ్ ల తో నిరసన తెలుపాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.